నవభూమి
హైదరాబాద్
21 జూన్ ,2025 శనివారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in

# ఎయిర్‌పోర్ట్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్

- రూ.14,000 కోట్లతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ విస్తరణ
- అంతర్జాతీయ కనెక్టివిటీకి కీలక కేంద్రంగా హైదరాబాద్
- ప్రస్తుత సామర్థ్యానికి మించి పెరుగుతున్న డిమాండ్
- కొత్త టెర్మినల్, అదనపు రన్‌వే నిర్మాణం తలపెడుతున్నారు
- 2029 నాటికి విస్తరణ పూర్తి చేయాలని లక్ష్యం
- వివిధ రంగాల్లో వేలాది ఉద్యోగాలకు అవకాశాలు
- పర్యాటక, వాణిజ్య రంగాల అభివృద్ధికి వేదిక
- పర్యావరణ అనుకూల సాంకేతికతకు ప్రాధాన్యత
- హైదరాబాద్‌ను గ్లోబల్ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే దిశగా చర్యలు

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో అంతర్జాతీయ విమాన సేవలకు కేంద్రంగా ఉన్న శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం భారీ విస్తరణకు సిద్ధమవుతోంది. ప్రయాణికుల రద్దీ, విమాన రాకపోకలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో.. జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఈ విమానాశ్రయాన్ని సుమారు రూ.14,000 కోట్లతో విస్తరించాలని యోచిస్తోంది. రానున్న కాలంలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ కనెక్టివిటీకి ఒక కీలక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ బృహత్తర ప్రాజెక్ట్ ను చేపడుతున్నారు. ఈ విస్తరణ.. నగరం ఆర్థిక వృద్ధికి, ప్రపంచ వేదికపై దాని స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి గణనీయంగా దోహదపడనుంది. పెరుగుతున్న డిమాండ్..

2008లో ప్రారంభమైన శంషాబాద్ విమానాశ్రయం.. అతి తక్కువ కాలంలోనే భారతదేశంలో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాలలో ఒకటిగా మారింది. దీని ప్రస్తుత సామర్థ్యం పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యకు సరిపోవడం లేదు. హైదరాబాద్, దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్ కేంద్రంగా మారడంతో.. అంతర్జాతీయ, దేశీయ ప్రయాణాల డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో.. ప్రయాణి కులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విమానాశ్రయాన్ని సిద్ధం చేయడానికి విస్తరణ అవసరమని

ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా.. ప్రయాణికుల సౌకర్యార్థం ఒక కొత్త టెర్మినల్, విమానాల రాకపోకలను సులభతరం చేయడానికి ఒక అదనపు రన్‌వేను నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నూతన మౌలిక సదుపాయాలు విమానాశ్రయం కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయి. వచ్చే ఏడాది (2026) ప్రారంభంలోనే విస్తరణ పనులను మొదలుపెట్టి.. 2029 నాటికి వాటిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కాలపరిమితిలో.. పనులు వేగంగా, సమర్థవంతంగా పూర్తి చేయడానికి కృషి చేయనుంది.

రూ.14,000 కోట్ల భారీ పెట్టుబడి కేవలం మౌలిక సదుపాయాల పెంపుదలకు మాత్రమే పరిమితం కాదు.. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై బహుముఖ సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. విమానాశ్రయం విస్తరణ పనుల ద్వారా ప్రత్యక్షంగా.. పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. నిర్మాణ రంగం, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, ఇతర అనుబంధ పరిశ్రమలకు ఇది ఊతమిస్తుంది. అంతేకాకుండా.. మెరుగైన వాయు కనెక్టివిటీ పర్యాటక రంగానికి, వాణిజ్య కార్యకలాపాలకు, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడానికి దోహదపడుతుంది. అమెరికాలో భారతీయ స్టూడెంట్‌పై కర్కశం.. ఎయిర్‌పోర్టులో సంకెళ్లు వేసి, నేరస్తుడిలా బహిష్కరణఈ విస్తరణ ప్రాజెక్టులో సుస్థిరత అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, స్మార్ట్ ఎయిర్‌పోర్ట్ ఫీచర్లను ఉపయోగించి భవిష్యత్ అవసరాలకు ధీటుగా విమానాశ్రయాన్ని తీర్చిదిద్దాలని %+వీ=% భావిస్తోంది. రానున్న పదేళ్లలో హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తుల్లో ఒకటిగా మారాలనే లక్ష్యంతో ఈ విమానాశ్రయం విస్తరణ ఒక కీలకమైన సాధనంగా నిలుస్తుంది. ఇది హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో మరింత ప్రముఖంగా నిలుపుతుంది.



# హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో సురక్షితమైన, సులభమైన ప్రయాణానికి వీలుగా నూతన ట్రాఫిక్ నియంత్రణ విధానాలు అమలులోకి రానున్నాయి. నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మీడియాకు ఈ వివరాలు వెల్లడించారు. నగర రహదారులపై వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, సగటు వేగం గంటకు 24 నుంచి 26 కిలోమీటర్లకు చేరిందని ఆయన పేర్కొన్నారు. సుమారు 90 లక్షలకు పైగా వాహనాలు రోజూ తిరుగుతున్నప్పటికీ.. రహదారుల విస్తీర్ణం మాత్రం పరిమితంగానే ఉందని.. ఈ పరిస్థితుల్లో పటిష్టమైన ట్రాఫిక్ నిర్వహణ అత్యవసరమని ఆయన వివరించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు అధునాతన సాంకేతికతను వినియోగించుకోవడానికి పోలీసులు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో.. గూగుల్‌తో కలిసి పని చేయాలని నిర్ణయించారు. గూగుల్ మ్యాప్స్ డేటా అనలిటిక్స్ వ్యవస్థలను ఉపయోగించుకొని.. ఇప్పటికే రూ.100 కోట్ల వ్యయంతో ఎల్ అండ్ టి ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐటీఎంఎస్) సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తామని సీపీ తెలిపారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్లను ఉపయోగించి పర్యవేక్షణ, నియంత్రణ చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, వ్యూహాత్మక ప్రాంతాల్లో ఎత్తైన భవనాలపై హై-రైజ్ కెమెరాలు (బర్డ్స్ ఐ వ్యూ) 25 చోట్ల ఏర్పాటు చేశామని.. భవిష్యత్తులో వీటి సంఖ్యను పెంచుతామని వివరించారు. ఈ వినూత్న ఆలోచన నగర ట్రాఫిక్ పై సమగ్ర పర్యవేక్షణకు దోహదపడుతుంది. ప్రస్తుతం నగరంలోని 85 శాతం ట్రాఫిక్ సిగ్నల్స్ ఆటో మోడ్‌లో పనిచేస్తున్నాయని.. దీనిని 90 శాతానికి పెంచే లక్ష్యంతో ఉన్నామని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఇది ప్రయాణ సమయాన్ని తగ్గించి, వాహనాల సగటు వేగాన్ని మరింత పెంచుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తన పర్యటనల కోసం ట్రాఫిక్‌ను ఎక్కువసేపు నిలిపివేయవద్దని.. ఎదుటి మార్గంలో వాహనాలను వదిలిపెట్టాలని సూచించారని.. ఇది పౌరుల సౌకర్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుందని ఆయన అన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై నమోదు చేసే కేసుల సంఖ్యపై కాకుండా.. ఉల్లంఘనల నాణ్యతపై, వాహనదారులలో క్రమశిక్షణ మార్పు తీసుకురావడంపై దృష్టి పెడతామన్నారు.



నగరంలో ఆక్రమణలు, నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు చేపట్టిన 'ఆపరేషన్ రోప్'ను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్తామని సీపీ ప్రకటించారు. ఫుట్‌పాత్‌లు, తోపుడు బండ్ల ఆక్రమణలను తొలగించడం వల్ల రహదారులపై వేగం పెరిగిందని.. ఇది సానుకూల పరిణామమని ఆయన అన్నారు. అయితే.. సిబ్బంది కొరతను అధిగమించడానికి, ట్రాఫిక్ నిర్వహణలో పౌర భాగస్వామ్యాన్ని పెంచడానికి ఒక వినూత్న పథకాన్ని అమలు చేయనున్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 'ట్రాఫిక్ మార్షల్' పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. పెద్ద వ్యాపార, వాణిజ్య సముదాయాలు, ఆసుపత్రులు తమ పరిసరాల్లోని ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతను తీసుకోవాలని, ఇందుకోసం తమ సొంత సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. ఈ సిబ్బందికి పోలీసులు ప్రత్యేక శిక్షణ ఇస్తారని, తద్వారా వారు సమర్థవంతంగా ట్రాఫిక్ ను నియంత్రించగలరని తెలిపారు. రాత్రిపూట ట్రావెల్స్ బస్సుల వల్ల జరుగుతున్న ఇబ్బందులపై కూడా చర్చించి పరిష్కారం కనుగొంటామని సీపీ హామీ ఇచ్చారు. ఈ సమగ్ర ప్రణాళికలు హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి మెట్రో నగరంగా తీర్చిదిద్దడానికి దోహదపడతాయని భావిస్తున్నారు.

## కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల సమావేశం









**తల్లాడ, నవభూమి, జూన్ 20:** తల్లాడ గ్రామంలో జి ఎ న్ ఆ ర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలు అర్హులు గల పేద ప్రజలకు అందిస్తున్నాము. అని తెలిపారు. అదేవిధంగా అహ్మదాబాద్ విమానా ప్రమాదంలో మరణించిన మృతులకు ప్రగాఢ సానుభూతి మరియు మౌనం పాటించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, బట్టి విక్రమార్క , మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి. దయానంద్ ప్రజల పక్షాన ఉంటూ నిరంతరం ఏనలేని కృషి చేస్తున్నారని. ఈ సందర్భంగా తెలిపారు. నారాయణపురం గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభ సర్పంచి ,ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో బలమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలబెట్టాలని, ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. పార్టీలో ఎటువంటి వర్గ విభేదాలకు తావివ్వకుండా అందరము కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల నీ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. మట్టా దయానందుకు రానున్న స్థానిక ఎన్నికల్లో ఎదురుకోవాల్సిన పరిస్థితులను, పలు సూచనలు, సలహాలను తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రతి గడపగడపకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంపై మాట్లాడిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు విషాన్ని ఉద్దేశం చేసిన మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనన్న డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాప సుధాకర్ తల్లాడ మండల మేజర్ పంచాయతీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ,మహిళా యూత్ ఎన్ ఎస్ యు ఐ, నాయకులు పాల్గొన్నారు.

## విలేఖరిని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

**మేడిపల్లి, నవభూమి,జూన్ 20:** విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్ట్ ను బెదిరించడంతో ఓ వ్యక్తిపై కేసు నమోదు అయిన సంఘటన మేడిపల్లి పోలిస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ గోవింద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం న్యూస్ తెలంగాణ దినపత్రికలో పని చేస్తున్న జర్నలిస్టు విధి నిర్వహణలో భాగంగా అక్రమ నిర్మాణంపై కథనం రాయడంతో బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీకి చెందిన దయ్యాల మహేష్ అను వ్యక్తి జర్నలిస్ట్ ఇంటికి వెళ్ళి అసభ్య పదజాలంతో దూషిస్తూ నా ఇంటిపై వార్త ఎందుకు రాసావు నీ అంతు చూస్తానని బెదిరింపులకు పాల్పడటంతో సదరు విలేకరి పోలీసులకు పిర్యాదు చేశాడు, విచారణ జరిపిన పోలీసులు 351(2),351 బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## సమారిటన్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో

# యోగా దినోత్సవం

**సికింద్రాబాద్-నవభూమి:** శారీరక, మానసిక భావోద్వేగ శాంతికి పెద్ద పీఠ వేసేలా సమారిటన్ పబ్లిక్ స్కూల్ సికింద్రాబాద్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిపి 200 మందికిపైగా ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**సమారిటన్ పబ్లిక్ స్కూల్ యోగా పట్ల నిబద్ధత**

సమారిటన్ పబ్లిక్ స్కూల్‌లో యోగా ఒక విడత కార్యక్రమం కాదు – అది పాఠ్య ప్రణాళికలో భాగంగా నిత్యావసరంగా ఉండే అంశం. ప్రతి విద్యార్థికి మానసిక స్థిరత్వం, ఏకాగ్రత, శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ప్రతి వారానికి ప్రత్యేక యోగా తరగతులు నిర్వహించబడుతున్నాయి. పోస్ట్-కోవిడ్ కాలంలో, పిల్లలలో గమనించబడుతున్న ఏకాగ్రత లోపం, ఆందోళన లాంటి సమస్యలకు యోగా సమర్థ పరిష్కారంగా నిలుస్తోంది

**నాయకుల సందేశం**

ఈ సందర్భంగా సమారిటన్ పబ్లిక్ స్కూల్ తరఫున ప్రిన్సిపాల్ టీచింగ్ టీమ్ మాట్లాడుతూ:"ఈ కాలంలో పిల్లలలో అంతర్గత శక్తిని వెలికితీయాలంటే పాఠ్య విజ్ఞానంతో పాటు శారీరక – మానసిక స్థైర్యం చాలా అవసరం. యోగా ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు, నిబద్ధత, శాంతి వంటి శక్తులు పెంపొందుతాయి."

స్టేడియంలో రాష్ట్ర స్థాయి వేడుకలలో పాల్గొన్న సమారిటన్ టీం

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా వేడుకల్లో సమారిటన్ పబ్లిక్ స్కూల్ నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు:

- కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి
- తెలంగాణ గవర్నర్ శ్రీ విష్ణుదేవ్ వర్మ
- భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సాదుల మధుసూదన్
- యోగా నిపుణులు

వారు పిల్లల్లో భారతీయ సంప్రదాయాల పట్ల అవగాహనను పెంపొందించే సమారిటన్ పాఠశాల ప్రయత్నాలను కొనియాడారు.



**పిల్లల కోసం యోగా – జీవితాంత ప్రయోజనం**

యోగా వల్ల విద్యార్థులకు కలిగే లాభాలు:

- మెరుగైన ఏకాగ్రత– మెమొరీ
- ఒత్తిడి తగ్గింపు, ధైర్యం పెంపు
- శారీరక ఆరోగ్య పెంపు
- నియమిత జీవనశైలి
- ఆత్మవిశ్వాసం, సహనం, విలువలపై బలమైన పునాదులు



## ఒకరు అరెస్టు, మరో ఇద్దరి కోసం గాలింపు

### ఉబర్ డ్రైవర్ నుంచి 80000 విలువైన మత్తు పదార్థాలు స్వాధీనం





**కూకట్ పల్లి, జూన్ 19 (నవభూమి ప్రతినిధి):** కూకట్‌పల్లి పోలీసుల చెక్‌డ్రైవ్‌లో భారీగా గంజా, హాషిష్ ఆయిల్ పట్టుబడింది. ముసాపేట హబీబ్‌నగర్‌కు చెందిన కోప్పునీడి శ్రీరామాంజనేయులు అలియాస్ రాము అనే వ్యక్తి అరెస్టయ్యాడు. అతని వద్ద నుండి 3.8 కేజీల గంజా, 460 గ్రాముల హాషిష్ ఆయిల్, టోయోటా ఎటియోస్ కారు, ఐఫోన్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐడీఎల్ సరస్సు రోడ్డుపై గురువారం సాయంత్రం 5.15 గంటల సమయంలో వాహన తనిఖీలు జరుగుతున్న సమయంలో, తెలుపు రంగు కారులో వచ్చిన ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. సిబ్బంది వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు. వాహనంలో గంజా, హాషిష్ ఆయిల్ ఉన్నట్లు అతను స్వయంగా అంగీకరించాడు. సమాచారం వెంట క్లూస్ టీమ్‌ను, పంచులను అక్కడికి రప్పించి కారును తనిఖీ చేయగా, రెండు క్యారీబ్యాగుల్లో మత్తు పదార్థాలు బయటపడ్డాయి. మూడుప్యాకెట్లలో ఉన్న గంజా బరువు మొత్తం 3811 గ్రాములు కాగా, మరో బ్యాగ్‌లో 10 గ్రాముల చొప్పున 46 బాటిళ్ల హాషిష్ ఆయిల్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. క్లూస్ టీమ్ వాస్తవాన్ని ధృవీకరించింది. మత్తు పదార్థాలతో పాటు అతని వాహనం, మొబైల్ ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అతని స్వీకారంలో గత సంవత్సరం నుంచి గంజా వ్యాపారంలో ఉన్నట్లు వెల్లడించాడు. షాపూర్‌కు చెందిన సాయి అనే వ్యక్తి, విశాఖపట్నానికి చెందిన సురేష్ నుంచి డ్రగ్స్ తెప్పించి నగరంలో విక్రయిస్తున్నట్లు తెలిపాడు. ఈ నెల 15న విశాఖ నుంచి గంజా, హాషిష్ ఆయిల్ తెప్పించి హైదరాబాద్‌కు వచ్చారు. ఈ నెల 16న కొంత మొత్తాన్ని కొండాపూర్ ఎంజీ షోరూమ్ వద్ద విక్రయించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో సాయి, సురేష్ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. నిందితుడిని మత్తు పదార్థాలతో పాటు కోర్టులో హాజరుపరిచి, తదుపరి చర్యలు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడం కోసం

# హెల్ప్ లైన్ ఏర్పాటు

### స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్ నాయక్ ,శివ కృష్ణారెడ్డిలు





**కూకట్‌పల్లి, జూన్ 20 (నవభూమి ప్రతినిధి) :** విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడం కొరకు ఒక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాహుల్ నాయక్, శివ కృష్ణారెడ్డి లు తెలిపారు. శుక్రవారం జేఎన్టీయూ హెచ్లో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యుల సమావేశం నిర్వహించారు. అనంతరంహెల్ప్ లైన్ కు సంబంధించిన గోడ పత్రిక ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రవేశ పరీక్షలు పూర్తిచేసుకుని, మంచి ర్యాంకులు పొంది, ఎంసెట్, పీజీ, ఈసెట్, పాలిసెట్, ఈసెట్, ఐసెట్ తదితర కోర్సులలో జాయిన్ కావడం కొరకు విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడానికి స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యుల చరవాణి నెంబర్లకు సంప్రదించవచ్చునని తెలిపారు. వేలాది మంది గ్రామీణ విద్యార్థులు సరైన అవగాహన లేక మంచి ర్యాంకులు వచ్చినప్పటికీ, వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవడంలో, అవసరమైన ధృవీకరణ పత్రాలు సబ్మిట్ చేయడం లో పొరపాట్లు పడి సైతం ఇబ్బందులు ఎదుర్కొని, కోరుకున్న కళాశాలలో కాకుండా, ఏదో ఒక వచ్చిన కళాశాలలో జాయిన్ అవుతున్నారన్నారు. అవగాహన రాయిత్యం కారణంగా సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకురాలేక, సమయానికి కౌన్సిలింగ్ అటెండ్ కాలేక పోతున్నారని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడే కొంతమంది విద్యార్థులు ఏ కళాశాలకు, ఏ కేటగిరికి, ఏ ర్యాంకు కు ఎంత ఫీజు రీయింబర్స్మెంట్ వస్తుంది అనే విషయం తెలియక, ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకున్న విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ వస్తుందనే విషయం తెలియక కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటువంటి ఇబ్బందులు అన్ని దృష్టిలో ఉంచుకొని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ విషయంలో గాని, వెబ్ ఆప్షన్స్ విషయంలో గానీ ఎటువంటి ఇబ్బందులు ఉన్న ఈ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు నెంబర్లను 780 1009838, 9392868221, 9392 325 790, 8897546 509, 8885109017, 798183 835 కి సంప్రదించినట్లయితే మేము వారికి తగిన సమాచారాన్ని అందిస్తే గైడెన్స్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సిద్ధార్థ, బ్రహ్మం గౌడ్, అరవింద్ కుమార్, సాగర్ నాయక్, దుర్గాప్రసాద్, సాయికుమార్, వసంత్, చందు, విశాల్, సుజయ్, తనుజ్, ధనుంజయ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగా కార్యక్రమంలో పాల్గొనాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 20:** అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని జూన్ 21న మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ పార్కులో నిర్వహించే యోగ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ కోరారు. కొండాపూర్ లోని బిజెపి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు పట్టాభిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొనే మహిళలు, పురుషులకు బిజెపి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ టీ షర్టులను అందజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జీవితం ఆరోగ్యంగా, నిత్యం హుషారుగా, అనారోగ్యం దరిచేరకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ ఉదయం ఒక గంట సేపు యోగాసనాలు వేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నించాలని సూచిస్తూ జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ యోగా వేడుకల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోయిని మహేష్ యాదవ్, ప్రభాకర్, లక్ష్మణ్ ముదిరాజ్, మహేష్ యాదవ్, గణేష్, ఆంజనేయులు సాగర్, శ్రీనివాస్, అరవింద్ రాము, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు

# సమాజాభివృద్ధికి కృషి చేయాలి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్‌పల్లి, జూన్ 20 (నవభూమి ప్రతినిధి) :** సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు సమాజాభివృద్ధికి కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. మూసాపేట హెచ్పీ రోడ్ లోని సాయి సేవా సంఘం ఆహ్వానం మేరకు అనాథ పిల్లల ఆశ్రమంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలు, కళలు, వివిధ నృత్యాల్లో తమ ప్రతిభ పాటవాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ చిన్నారుల క్రమశిక్షణ అహుతులను విశేషంగా ఆకట్టుకుంది. సాయి సేవా సంఘం చిన్నారులను తీర్చిదిద్దుతున్న విధానాన్ని రమేష్ అభినందించారు. అనాథ పిల్లల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పరిస్థితులపై చెల్లించిన రమేష్ తనవంతుగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అప్పటికప్పుడే ప్రకటించారు. దీనిపై ఆశ్రమ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ప్రదీప్, అరుణ, సుశీల, నాయకులు లక్ష్మయ్య, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.




## ప్రణాళికాబద్ధంగా సాకి చెరువు అభివృద్ధి :

### శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువును ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 7 కోట్ల రూపాయలతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పటాన్ చెరు పట్టణ ప్రజల కోసం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, మత్స్యకార సహకార సంఘం ప్రతినిధులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- రూ.4 కోట్ల సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 20:** ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హెచ్ఎల్ కాలనీలో హెచ్ఎండిఎ నిధుల ద్వారా రూ.4 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, హెచ్ఎండిఎ ఏఈ క్రాంతి కిరణ్ లతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ హెచ్ఎల్ కాలనీ, కెఎంఆర్ ఎస్టేట్, పారమౌంట్ కాలనీలతో పాటు చుట్టుపక్కల కాలనీల వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తానని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, బి.గోపాల్ యాదవ్, కాలనీ అధ్యక్షుడు సిహెచ్ పరశురామ్, ప్రధాన కార్యదర్శి విసి సిద్దయ్య, సభ్యులు నరేంద్ర, పి.కిషోర్, సుబ్బారెడ్డి, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో గండిగూడెం ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

- 5 కోట్ల రూపాయలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం
- 2 కోట్ల రూపాయల సొంత నిధులు కేటాయింపు



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని గండిగూడెంలో ఐదు కోట్ల రూపాయలతో నిర్మించిన ఫంక్షన్ హాల్ లో అతి త్వరలో ప్రారంభించినున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఫంక్షన్ హాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫంక్షన్ హాల్ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. హాల్ నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయల సొంత నిధులు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఆధునిక వసతులతో ప్రజలందరికీ ఉపయోగపడేలా దీనిని తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. సుల్తాన్పూర్, దాయర, వడకపల్లి, జానకంపేట, తదితర గ్రామాల ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వివాహది శుభకార్యాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. అనంతరం ఫంక్షన్ హాల్ సమీపంలో నిర్మిస్తున్న గ్రామ దేవతల ఆలయాలను పరిశీలించారు. త్వరలోనే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనంతరం సుల్తాన్ పూర్ మల్లన్న గుడి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు రాజు, సత్యనారాయణ, భాస్కర్ గౌడ్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

### రైతు భరోసా నిధుల విడుదలకు డిమాండ్ చేస్తూ...

# బీఆర్ఎస్ పార్టీ ధర్నా



పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి: నేడు ఉదయం 9:30 గంటలకు పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో రైతులకు న్యాయం కోసం పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి అనే డిమాండ్తో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, జిల్లా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మ రెడ్డి , మాణిక్ రావు, డి.సి.ఏం.ఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి హాజరువుతున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. పటాన్ చెరు పరిధిలోని రామచంద్రపురం, జిన్నారం, పటాన్ చెరు, అమీన్ పూర్ మండలాలలో సుమారు 42,302 ఎకరాల భూమి ఉన్న రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పటివరకు 27,120 మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ కాకపోవడంతో, వేలాది మంది రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఈ ఆందోళనలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ నాయకులు కోరారు.

## పార్టీ కొరకు కష్ట పడేవారికే అవకాశం

**ముఖ్య కార్యకర్తల సమావేశంలో దానం, రోహిన్ రెడ్డి స్పష్టం**




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 20:** కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కొరకు నిరంతరం శ్రమించే వారికే రానున్న ఎన్నికలలో పార్టీ అవకాశం కల్పిస్తుందని ఖైరతాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రోహిన్ రెడ్డి, శాసనసభ్యులు దానం నాగేందర్ స్పష్టం చేశారు. బంజారా లేక్ వ్యూ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక ఎన్నికలలో ఖైరతాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 6 డివిజన్లో పూర్తిస్థాయిలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశానికి ఆలస్యంగా హాజరైన ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ రెడ్డి వర్గీయులు, దానం వర్గీయుల మధ్య కొంతసేపు రసాభాస చోటుచేసుకుంది. దీంతో కల్పించుకున్న రోహిన్ రెడ్డి గొడవను సర్దుమనిగేలా చేశారు. ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్ సంగీత, కాంగ్రెస్ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## నేడు పటాన్ చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో యోగా డే వేడుకలు

- మైత్రి మైదానంలో పూర్తయిన ఏర్పాట్లు
- 3000 వేల మంది హాజరవుతారని అంచనా
- ప్రతి ఒక్కరికి యోగ గొప్పతనం తెలియజేయడమే లక్ష్యంగా యోగా డే వేడుకలు



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి యోగా ప్రాముఖ్యత తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో నేడు పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం మైత్రి మైదానంలో యోగా డే వేడుకల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో.. విశ్వశాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ ఉద్దేశమని తెలిపారు. విశ్వవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలు యోగ విశిష్టతను తెలుసుకొని ప్రతిరోజు యోగ సాధన చేస్తున్నారని తెలిపారు. యోగ మార్గం ఆవిష్కృతమైన భారతదేశంలో ప్రజలందరూ యోగ సాధన చేసి పరిపూర్ణమైన ఆరోగ్యం పొందాలని కోరారు. యోగ వేడుకలకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహర్షి పతాంజలి సంస్థ శిక్షకుల ఆధ్వర్యంలో యోగ విన్యాసాలు చేయడం జరుగుతుందని తెలిపారు. శనివారం ఉదయం ఏడు గంటల నుండి. 9 గంటల వరకు యోగ వేడుకలు జరుగుతాయని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, కార్మికులు మహిళలు, విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని కోరారు.

### చిల్కానగర్ డివిజన్‌లో కోటి 4లక్షల రూపాయల

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే బండారి,కార్పొరేటర్ బన్నాల**



**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్ లోని న్యూ రాంనగర్ కాలనీలో బీరప్ప గడ్డలు ప్రశాంత్ నగర్ కాలనీలో సుమారు 80 లక్షల రూపాయలతో స్టార్మ్ వాటర్ డ్రీమ్ పైప్లైన్ పనులకు, కావేరి నగర్ కల్వర్టు వద్ద చిల్కానగర్ ఉప్పల్ ప్రధాన రహదారిలో 16.5 లక్షల రూపాయల వ్యయంతో బాక్స్ డ్రైన్ పనులకు,అదేవిధంగా కావేరి నగర్ కల్వర్టు వద్ద ఇరువైపులా 7 లక్షల రూపాయల వ్యయంతో చైన్ లింకు ఫెన్సింగ్కు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,రాగిడి లక్ష్మారెడ్డి,బి.ఆర్.ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాన్స్టెన్సీ ఇంచార్జ్,విచ్చేసి శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ని అన్ని హంగులతో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, డివిజన్ నీ ఒక ప్రణాళిక అబద్ధంగా సీవరేజ్ పైప్ లైన్లు లతో,స్టార్మ్ వాటర్ డ్రీమ్ పైప్ లైన్లులతో,బాక్స్ డ్రైన్ లతో, మంచినీళ్ల పైపులైన్లు తదానంతరం సిసి రోడ్లతో అన్ని ప్రాంతాలను అటు బస్తీలు మరియు కాలనీలను సమానంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కొనియాడారు.చిల్కానగర్ డివిజన్ ని నియోజకవర్గం లోనే ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామని అన్నారు,ఈకార్యక్రమంలో ఈఈ హరి లాల్,డిఈ వినీల్ గౌడ్,ఏఈ రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బస్తివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్



**ఉప్పల్ -నవభూమి:** మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది.హబ్సిగూడ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు,ప్రథమ శ్రేణి,ద్వితీయ శ్రేణి,తృతీయ శ్రేణి, బ్యాచ్ లను మరియు ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని,పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు.అలాగే క్రీడా సామాగ్రి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు, ప్రథమ శ్రేణి,ద్వితీయ శ్రేణి,తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు.ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు,విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ,వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కైత్లాపూర్ మైదానంలో

# ఇద్దరి వద్ద నుంచి గంజా పట్టివేత

**నిందితులను అరెస్ట్ చేసిన కూకట్‌పల్లి పోలీసులు**



**కూకట్ పల్లి, జూన్19 (నవభూమి ప్రతినిధి):** కూకట్‌పల్లి కైత్లాపూర్ మైదానంలో గంజా సేవిస్తూ ఉన్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి దాదాపు 596 గ్రాముల గంజాను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన గురువారం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కి చెందిన ఎస్ఐ జె. శ్రీనివాస్ బాబు తనకు విశ్వసనీయ సమాచారం అందిందని చెప్పారు. ఉదయం 10 గంటల సమయంలో ఒక తెల్లటి బ్యాగుతో ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులు గంజా కలిగి ఉన్నారని సమాచారం లభించిందని తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఆయన తన ఉన్నత అధికారికి సమాచారం ఇచ్చి, దర్యాప్తు చర్యలు ప్రారంభించారు. దర్యాప్తు కోసం క్లూస్ టీం, రెండు పంచులు, పోలీస్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ ఇద్దరు వ్యక్తులు మైదానంలో అనుమానాస్పదంగా కనిపించగా, వారి వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో తీవ్ర వాసన ఉండు పొడి రూపంలో గంజా ఉండటం గుర్తించారు. కాగా డ్రైవర్ గా పనిచేస్తున్న షేక్ హాజీ బాబా అలియాస్ జునైద్ (35), కార్పెంటర్ గా పనిచేస్తున్న షేక్ మహ్మద్ (35) లను అరెస్టు చేసి విచారణ చేపట్టగా నిందితులు నేరం ఒప్పుకున్నారు. గంజా సేవించే అలవాటున్న వారు అని విచారణలో వెల్లడించారు. వీరిద్దరూ దూల్‌పేట, హైదరాబాద్ నుంచి తరచుగా గంజా కొనుగోలు చేసేవారు. ఈ నెల 16న మహారాష్ట్రలోని పార్లి ప్రాంతంలోని ఇరానీ బస్తీకి వెళ్లి గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుంచి 750 గ్రాముల గంజాను రూ.8000కి కొనుగోలు చేసినట్టు తెలిపారు. అక్కడి నుంచి 17న హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. 19వ తేదీన మిగిలిన గంజాను కైత్లాపూర్ మైదానంలో సేవిస్తున్న సమయంలో పట్టుబడ్డారు. వీరి వద్ద నిండి గంజా 596 గ్రాములు, ఖాళీ జిప్ లాక్ కవర్లు, బ్యాగ్, సెల్ ఫోన్ (మూవీ మ్యాక్స్ కంపెనీకి చెందిన మొబైల్, ఐఎంఈఐ: 355769161796058) లను సీజ్ చేశారు. ఇద్దరికీ మత్తుపదార్థాల టెస్ట్ (యూరిన్ టెస్ట్) జరిపారు. నిందితులిద్దరిలోనూ గంజా సేవనకు సంబంధించి పాజిటివ్ రిపోర్టు వచ్చింది. అనంతరం వారిని అరెస్ట్ చేసి, సీజ్ చేసిన వస్తువులతో పాటు మల్కానాలో అప్పగించి, చట్ట ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## కుత్బుల్లాపూర్‌ను అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూన్ 20:(నవభూమి ప్రతినిధి)-** గాజుల రామారం డివిజన్ ఒక్షిత హిల్ వ్యూ కాలనీ నందు 60.00 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దె ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే పరమావధిగా అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, శివారు ప్రాంతాలలో రోజురోజుకు వెలుస్తున్న కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం ఒక్షిత హిల్ వ్యూ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, ఒక్షిత హిల్ వ్యూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు సి.నాగరాజు, అడ్వైజర్ ఎం. సురేంద్ర, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, చందు సుంకరి, బోయిని మహేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సమ్మయ్య యాదవ్, రాములు గౌడ్, కరుణాకర్ రాజు, శివా నాయక్, జునైద్, ప్రసాద్, గౌస్, వాహీద్,మహిళా అధ్యక్షురాలు సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

## కైసర్ నగర్‌పై ప్రత్యేక దృష్టి సారించాం

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ -జూన్-20:(నవభూమి ప్రతినిధి)**గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొని ఉన్న సీసీ రోడ్డు పనులు, భూగర్భ డ్రైనేజీ పనుల సమస్యనుఎమ్మెల్యేలియజేశాఅనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. గత పదేళ్లకాలంలకుత్బుల్లాపూర్నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని, ఇదే కైసర్ నగర్ ప్రాంతంలో ప్రతీ గల్లీలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజ్ సదుపాయం కల్పించడంతో పాటు కైసర్ నగర్ ప్రధాన రహదారిని అభివృద్ధి పరిచామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మల్లారెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం మాధవి, ఈఈ కిష్టప్ప, వివిధ విభాగాల అధికారులు, మరియు పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, అజయ్ గుప్తా, మక్సూద్, సాయి బాబా, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, చందు సుంకరి, బోయిని మహేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సమ్మయ్య యాదవ్, రాములు గౌడ్, కరుణాకర్ రాజు, నవీన్, శివా నాయక్, ప్రసాద్, జునైద్, గౌస్, నయీం, శ్రీనివాస్ యాదవ్, కిషోర్, వాహీద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా, మామి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రదాత బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - జూన్ 20:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,అభిమానులు,కార్యకర్తలు, మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమమే పరమావధిగా, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని, నియోజకవర్గ ప్రజలు ఏ సమస్యలున్నా తనను కలవవచ్చని అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారామే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ - జూన్ 20:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గంలోని దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## ఎంపీ వద్దిరాజు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 20:**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరయ్యారు.స్థాయీ సంఘం నాలుగు రోజుల అధ్యయన యాత్ర కర్ణాటకలోని మంగళూరులో శుక్రవారం ప్రారంభమైంది,ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఛైర్మన్ సునీల్ తర్కరే అధ్యక్షత వహించారు.పెట్రోలియం,సహజ వాయువు ఉత్పత్తులు,వాటి ధరలు,వినియోగదారులకు అందుతున్న సేవలు,వాటి డిమాండ్,మరింత మెరుగైన,సత్వర సేవలు అందించేందుకు తీసుకుంటున్న, చేపట్టవలసిన చర్యలు,ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.

# అభివృద్ధికి కొత్త నిర్వచనం తెలంగాణ





**హైదరాబాద్ - జూన్ 20:(నవభూమి ప్రతినిధి)**అసోచామ్ సదరన్ కౌన్సిల్ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 20:ఆర్థిక అభివృద్ధి తో పాటు మానవీయ కోణాన్ని జోడిస్తూ తెలంగాణ రాష్ట్రం లోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి ఓ కొత్త నిర్వచనాన్ని రచిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాదులోని లో అసోచామ్ సదరన్ సి ఎస్ ఆర్ కౌన్సిల్ సదస్సు, అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ, సామాజిక, పర్యావరణ బాధ్యత లతో కూడిన తెలంగాణను నిర్మించేందుకు యావత్ క్యాబినెట్ కట్టుబడి పని చేస్తుంది అన్నారు.మనం ఇప్పుడు అపార వనరులు ఉన్నా కానీ అసమానతలు ఉన్న ప్రపంచంలో జీవిస్తున్నాం అన్నారు. ' ' ట్రికిల్ డౌన్' ఆర్థిక వ్యవస్థలు పనిచేయలేవని స్పష్టం అయ్యింది, ఇప్పుడు కేవలం ' లిఫ్ట్ ఆల్' అందరినీ అభివృద్ధి చేయాలన్నది అనివార్యం అన్నారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం పునాదిపై నిలవాలని కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం, తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఆసిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తుంది అన్నారు. పారిశ్రామికవేత్తల చర్యలు దానం కోసం కాకుండా బాధ్యత కోసం కావాలి, మీ పని ప్రశంసల కోసం కాదు సామాజిక మార్పు కోసం అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మనందరి ప్రయత్నం సంస్థల నిర్మాణం కోసం మాత్రమే కాకుండా సమాజాల శ్రేయస్సు కోసం కూడా పనిచేయాలని డిప్యూటీ సీఎం ఉద్బోధించారు.

కార్పొరేట్ సంస్థలు సి ఎస్ ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు ఖర్చు చేసేందుకు తెలంగాణ రాష్ట్రం సరైన వేదిక అన్నారు. ఈ రాష్ట్రంలో మీరు అనుకున్న లక్ష్యాలను నూటికి నూరు శాతం నెరవేర్చడమే కాదు, ప్రతి పైసాను పారదర్శకంగా ఖర్చు చేసేందుకు అవకాశం ఉందని దేశవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో సి ఎస్ ఆర్ నిధులు ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం అనువైన ప్రాంతం అన్నారు. ఇక్కడ అనుకూలమైన అందరికీ సరిపోయే వాతావరణం, భాషా సమస్య లేదు, శాంతిభద్రతలు, తక్కువ ధరకు పుష్కలంగా లభించే మానవ వనరులు, అన్నిటికీ మించి ఫ్రెండ్లీ గవర్నమెంట్ ఇక్కడ ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఈ దేశంలోని రాష్ట్రాలతో కాదు అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతుంది అన్నారు. హెల్త్, ఫార్మా, ఐటీ, ఫుడ్ గ్రైన్స్ వంటి రంగాల్లో తెలంగాణ ది తిరుగులేని ప్రస్థానం అన్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో పేద విద్యార్థులకు విద్యను అందించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అని తెలిపారు. ఒక్కో పాఠశాలను 25 ఎకరాల క్యాంపస్లో, ఒక్కో పాఠశాలను 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నాం అన్నారు. మొదటి దశలో నియోజకవర్గానికి ఒక పాఠశాల చొప్పున 100 పాఠశాలలు మంజూరు చేసాం అన్నారు. స్కూల్స్ నిర్మించడం కాదు వాటిని నిర్వహించడమే సమస్య అని ఓ మిత్రుడు సూచించారు. ఈ నేపథ్యంలో నిర్వాణ కోసం కార్పొరేట్ కంపెనీలను సంప్రదించగా గొప్ప స్పందన కనిపించింది ఆ పాఠశాలలన్నిటిని నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని కార్పొరేట్ కంపెనీలు 15 రోజుల వ్యవధిలోనే హామీ ఇవ్వడం గమనార్హం అన్నారు.గతంలో నిర్మించిన 100 ఐటిఐ లను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నాం, ఈ కార్యక్రమానికి ప్రసిద్ధ కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చాయని డిప్యూటీ సీఎం తెలిపారు.సి ఎస్ ఆర్ అంటే లాభాల్లో రెండు శాతం ప్రజాహిత కార్యక్రమాలకు కేటాయించడానికి చట్టపరమైన బాధ్యతగా చూస్తాం, కానీ నేను ఒక భిన్నమైన దృష్టి కోణాన్ని సమావేశానికి హాజరైన వారితో పంచుకోవాలని కోరుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.సమాజాన్ని పరిగణలోకి తీసుకోని అభివృద్ధి సరైనది కాదు, ప్రయోజనం లేని లాభం శూన్యమే అన్నారు. సుస్థిరత అనేది పర్యావరణానికి మాత్రమే పరిమితం కాదు అది మానవ గౌరవాన్ని కూడా కలిగి ఉండాలన్నారు, అభివృద్ధి ఫలితాలు కేవలం కార్పొరేట్ ఆఫీసులకే పరిమితం కాకూడదు అవి ప్రభుత్వ పాఠశాలలోని బాలికలకు, ఇబ్బందుల్లో ఉన్న రైతులకు, అంతరించిపోతున్న గ్రామీణ కళాకారులకు చేరాలి అన్నారు.

ఉపాధి కల్పించే పరిశ్రమలను మేము ప్రభుత్వానికి విరాళాలు ఇచ్చే సంస్థలు గా కాకుండా భాగస్వాములుగా చూస్తున్నాం అన్నారు. పల్లెల్లో యువతకు గ్రీన్ స్కిల్ స్ లో శిక్షణ, మహిళా సంఘాలకు కేవలం నిధులు మాత్రమే కాకుండా యంత్రాలు, శిక్షణ, మార్కెటింగ్ పై అవగాహన కల్పించాలని ఒకేసారి నిధులు కేటాయించడం కాదు దీర్ఘకాలిక అభివృద్ధికి మార్గదర్శకులుగా మారుద్దాం అని డిప్యూటీ సీఎం అన్నారు. మీరు పని చేసే ప్రాంతాల్లో ప్రజల జీవన అనుభవాలను తెలుసుకోవాలని, స్థానిక ప్రజా సంస్థలతో కలిసి పని చేయాలని సూచించారు. నిర్మించిన భవనాలు పాతవి అవుతాయి కానీ ప్రజల నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వం వంటి అంశాలు నిరంతరం ప్రభావాన్ని చూపుతాయి అన్నారు. ప్రతి సి ఎస్ ఆర్ పథకం ప్రజలు తమ కాళ్ళ మీద నిలబడేలా చేయాలి, చేతులు చాచేలా కాదు, స్వరాజ్య స్ఫూర్తితో స్వయం విశ్వాసంతో నడవాలి అని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, నిర్వాహకులు సురేష్ చుక్కపల్లి, బారుల్ ఇస్లాం, అభిషేక రంజన్, కృష్ణ ఏదుల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై మండిపడ్డ కాంగ్రెస్ నేత హనుమంత్ రెడ్డి

◆సూరారం కృష్ణానగర్ కొత్త కుంటను బిఆర్ నాయకులు కొందరు కబ్జా రూమ్‌లు కడుతున్నారు

◆ చెరువులను, ప్రభుత్వం భూములను కబ్జా చేసిన బిఆర్ ఎస్ నాయకలనువదిలి పెట్టే ప్రసక్తే లేదు

" కబ్జాదారుల కోసం ప్రభుత్వం హైడ్రాను తెచ్చింది



**కుత్బుల్లాపూర్ - జూన్ 20:(నవభూమి ప్రతినిధి)** మూడు సార్లు గెలిచి ముప్పై చెరువు, కుంటలని కబ్జా చేశాడు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే పై మండిపడ్డ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హనుమంత్ రెడ్డి.సూరారం లోని పలు కాలనీల్లో బోరు బావులు ఎండి పోయి తీవ్ర నీటి కొరత ఏర్పడింది అంటూ కాలని వాసులు కొందరు రెడ్డిని కలిసి సమస్యను విన్నవించుకోగా. ఇవ్వాల కాలనీల్లో పర్యటించిన ఆయన స్థానికంగా ఉన్న నీటి కుంటను కబ్జా చేయడం వల్లనే నీటి కొరత ఏర్పడింది అన్నారు.సర్వే నెంబర్.23లో ఉన్న కొత్త కుంట చెరువు ను కొందరు బి ఆర్ ఎస్ నాయకులు మట్టి పోసి,పూడ్చి చెరువును కబ్జాలు చేస్తున్నారని రూములు నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోనీ పలు చెరువు లను స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేసి,ఆక్రమలకు పాల్పడ్డారని, వారిని వదిలే ప్రసక్తి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక, చెరువులు, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం హైడ్రా ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.కొత్త కుంట చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని,ఆక్రమణకు గురైన చెరువులను పునర్మించేవిధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి , శ్రీ రామ్ నగర్ మరియు కృష్ణ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్ -నవ భూమి:** ఖైరతాబాద్ లోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డిని కలిసి చర్లపల్లి డివిజన్ పరిధిలోని మోడీ విస్టాలో ప్రధాన సమస్య వాటర్ బిల్ అధికంగా వస్తుంది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎండీ అశోక్ రెడ్డిని కలిసి వాటర్ బిల్ అధికంగా వస్తుంది అని దానికి తోడు ఇంట్రెస్ట్ కూడా వేయడంతో రూ,7,45,240 /- రూపాయలు వచ్చింది అని తెలియజేయగా వెంటనే స్పందించిన ఎండీ గారు సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,మోడీ విస్టా మాజీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,వీర బ్రమ్మా చారి,కృష్ణ రావు,నర్ర వీర భద్ర రావు,భాస్కర్ , భరణీ తదితరులు పాల్గొన్నారు.

## దేవుడిపై రాయి వేసిన నిందితుడి అరెస్ట్





**కుత్బుల్లాపూర్ - జూన్ 20బీ(నవభూమి ప్రతినిధి)**సాయి నగర్ గణేష్ టెంపుల్ నందు దేవుడి విగ్రహంపై రాత్రి రాయివేసిన నిందితుడు, సమాచారం రాగానే స్పందించి దేవుడు పై రాయి వేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్టు బాచుపల్లి సిఐ చెప్పడం సంతోషం. దేవుడు విగ్రహానికి ఎలాంటి నష్టం జరగకపోవడం సంతోషం. సమాచారం వచ్చిన 12 గంటల లోపే నిందితుడిని పట్టుకున్నందుకు బాచుపల్లి పోలీసులకి ధన్యవాదాలు..

---



**అనారోగ్యంతో బాధపడుతూ యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలో చికిత్స పొందుతున్న రామంతాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్ తల్లి సిద్దమ్మని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఉప్పల్ -నవభూమి:**

### ఘనంగా లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్‌లో

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం





**హైదరాబాద్, జూన్ 21 (నవభూమి ప్రతినిధి):**శారీరక, మానసిక మరియు భావోద్వేగ సమతుల్యతకు బలమైన పునాది వేసే యోగా వేడుకలను లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఘనంగా నిర్వహించాయి. దిల్సుఖ్‌నగర్, బోడుప్పల్ శాఖలతో పాటు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పదేళ్లుగా కొనసాగుతున్న యోగా నిబద్ధత**

లోటస్ లాప్ పాఠశాలలు గత పదకొండు ఏళ్లుగా యోగా శిక్షణను విద్యా కార్యక్రమంలో భాగంగా ప్రవేశపెట్టిన కొద్దిమంది విద్యాసంస్థలలో ఒకటి. ప్రతి శాఖలో ప్రత్యేక యోగా గురువులు ఉండటం విశేషం. విద్యార్థుల ఏకాగ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో యోగా ముఖ్యపాత్ర పోషిస్తోంది. పోస్ట్–కోవిడ్ పరిస్థితుల్లో పిల్లల్లో పెరిగిన ఒత్తిడి, భయాలను తగ్గించడంలో యోగా గొప్ప సాధనమని పాఠశాలలు విశ్వసిస్తున్నాయి.

లోటస్ లాప్ ఛైర్మన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సందేశం

"యోగా అనేది వ్యాయామం మాత్రమే కాదు, జీవనశైలి. పిల్లల్లో ఏకాగ్రత లోపం, ఆత్మవిశ్వాస హీనత వంటి సమస్యలకు ఇది పరిష్కారం. విద్యతోపాటు మానసిక, శారీరక బలాన్ని అందించాలన్నదే మా లక్ష్యం," అని అన్నారు డాక్టర్ గోపాల్ రెడ్డి.

**ఎల్బీ స్టేడియం రాష్ట్ర స్థాయి వేడుకల్లో భాగస్వామ్యం**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా వేడుకల్లో లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యార్థులు ఘనంగా ప్రదర్శనలు ఇచ్చారు.

ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు:

కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి

తెలంగాణ గవర్నర్ శ్రీ విష్ణుదేవ్ వర్మ

భారత మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు

TRSMA రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సాదుల మధుసూదన్

స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవి

అనుభవజ్ఞులైన యోగా ఉపాధ్యాయులు

వారు యోగా వంటి విలువాధారిత విద్యా మార్గాలను ప్రోత్సహిస్తున్న లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ ను అభినందించారు.

**-యోగా వల్ల పిల్లలకు లభించే లాభాలు:**

-మెరుగైన ఏకాగ్రత, స్మృతి శక్తి

-ఒత్తిడి, ఆందోళన తగ్గింపు

-శారీరక ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెంపు

-శ్రద్ధతో కూడిన జీవనశైలి

-ఆత్మవిశ్వాసం, మానసిక స్థైర్యం పెంపు

## నిజాంపేటలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేషన్ అధికారులకు వినతి పత్రం



**కుత్బుల్లాపూర్ - జూన్ 20:(నవభూమి ప్రతినిధి)**నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేటలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిజాంపేట కార్పొరేషన్ మేనేజర్ ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అవినీతికి అడ్డాగా మారిందని ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎన్నిసార్లు సంబంధిత అధికారుల దృష్టికి కమిషనర్ కి వినతి పత్రం సమర్పించినప్పటికీ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా ఐఏఎస్ ఆఫీసర్ ని నియమిస్తేనే కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ ఇతర విభాగాల అవినీతి అధికారుల బాగోతం బయటపడడంతో పాటు కార్పొరేషన్ లోని ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని నిజాంపేటలోని ప్రజలు ఎదుర్కొంటున్న ఈ క్రింది సమస్యలను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ని ఫోన్ ద్వారా కోరడం మేనేజర్ కు తెలియజేయడం జరిగింది అని తెలియజేశారు .రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నిజాంపేట్ లోని వివిధ ప్రాంతాలలోని నాలాల క్లీనింగ్ మరియు వివిధ కాలనీలలో ముతల్లేని మ్యాన్ హోల్స్ లను గుర్తించి వెంటనే రిపేరు చేయాలి

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో వీధి వ్యాపారుల సౌకర్యార్థం వారికి కార్పొరేషన్ అధికారులు ఇబ్బడి ముబ్బడిగా పర్మిషన్ ఇవ్వడం ద్వారా రోడ్లకు ఇరువైపులా రోడ్డుపైన వ్యాపారం నిర్వహిస్తుండడం ద్వారా ప్రజలు ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్నారు వీధి వ్యాపారులకు పాసులతోపాటు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నియమనిబంధనలను ఏర్పాటు చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూడాలి ఇదే సమస్య పైన భారతీయ జనతా పార్టీ నిజాంపేట శాఖ తరపున మియాపూర్ ట్రాఫిక్ సిఐ కి వినతిపత్రం ద్వారా వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని తెలియజేశారు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీలలో నిర్వహించబడే వివిధ సంతల తై బజార్ వల్ల సంబంధిత గుత్తేదారుడు నుండి కార్పొరేషన్ కు దాదాపు 4539000 ఆదాయం వచ్చినప్పటికీ అనాథరైజ్డ్ గా ఉన్న వీధి వేండార్లా నుండి వివిధ కాలనీలా సంతలలో మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించిన రేట్ల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు వాటిపైన వెంటనే చర్యలు తీసుకోవాలి. జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో పట్టణాల్లోని పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల జనాభా ఉన్న నగరాలలో దాదాపు 70% కేంద్ర ప్రభుత్వ నిధులతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను నిర్మిస్తున్నారు .నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి యుసిచ్ సి.నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ మరియు ఇతర ముఖ్య విభాగాలలో ఉన్నటువంటి కాంట్రాక్ట ఎంప్లాయిస్ ని వెంటనే తొలగించాలి మరియు అవినీతి అధికారుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రవేట్ వ్యక్తులు ఇండ్ల వద్ద నుండి చేసే చెత్త సేకరణ గురించి ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా వారు సంబంధిత నివాసితుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు నిజాంపేట కార్పొరేషన్ లో చెత్త సేకరణకు ఒక ప్రామాణికమైన విధానాన్ని/ ప్రామాణికమైన రేట్లను నిర్ణయించి అమలు పరచాలి రాజధాని స్కూల్ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా చెత్తను వేయడం ద్వారా దుర్గంధంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు దానివల్ల దోమల సమస్య విపరీతంగా పెరిగిపోతుంది గతంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యే ప్రకటించిన విధంగా నిజాంపేట పరిధిలో మోడల్ రైతు బజార్, వంద పడకల ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల , మినీ స్టేడియం వంటివి ఏర్పాటు చేయడం కొరకు కార్పొరేషన్ అధికారులు చొరవ చూపాలి పైన పేర్కొన్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల రాబోయే రోజుల్లో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ప్రజలతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రవి యాదవ్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొంపల్లిలో కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్‌ను ప్రారంభించిన

# బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున, నటి శ్రీలీల



**ఖైరతాబాద్ జూన్ 20 (నవ భూమి ప్రతినిధి):**కొంపల్లిలో కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్‌ను ప్రారంభించిన బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున మరియు నటి శ్రీలీలప్రపంచ శ్రేణి వాతావరణంలో విలాసవంతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ప్రాంతంలోని కస్టమర్లకు మెగా-లాంచ్ ఆఫర్‌లను జ్యువెలరీ బ్రాండ్ ప్రకటించింది. కొంపల్లి, 20 జూన్ 2025: భారతదేశంలోని అతిపెద్ద మరియు అత్యంత విశ్వసనీయ ఆభరణాల బ్రాండ్‌లలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్ ఈరోజు కొంపల్లి సమీపంలోని సుచిత్ర సర్కిల్ వద్ద నున్న సురభి రామ కాంప్లెక్స్‌లో తమ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున మరియు నటి శ్రీలీల ఈ షోరూమ్‌ను ప్రారంభించారు. కళ్యాణ్ జ్యువెలర్స్ యొక్క వివిధ కలెక్షన్ల నుండి విస్తృత శ్రేణి డిజైన్‌లను ఈ షోరూమ్ ప్రదర్శిస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం చుట్టుపక్కల ప్రాంతాలలోని ఆభరణాల ప్రేమికులను అశేషంగా ఆకర్షించింది. అభిమానులు నటీనటులను చూడటానికి పెద్ద సంఖ్యలో విచ్చేసారు. ఈ కార్యక్రమం పట్ల వారు చూపిన ఆసక్తి, నిరీక్షణను ఇది ప్రతిబింబించింది. కళ్యాణ్ జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, "కళ్యాణ్ జ్యువెలర్స్ తో నాకున్న దీర్ఘకాల అనుబంధం పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. 'నమ్మకమే జీవితం ' అనే కంపెనీ సిద్ధాంతం పట్ల వారి నిబద్ధత పరిశ్రమలో వారిని ప్రత్యేకంగా నిలబెట్టింది. సేవా నైపుణ్యం మరియు కస్టమర్ కేంద్రీకృతత పట్ల కంపెనీ యొక్క అచంచలమైన అంకితభావం కళ్యాణ్ జ్యువెలర్స్‌ను దాని సహచర సంస్థల నడుమ భిన్నంగా నిలిపింది. ఈ రోజు మీ అందరినీ కలిసే అవకాశం లభించినందుకు చాలా సంతోషంగా ఉన్నాను , బ్రాండ్ తమ తదుపరి ఉత్తేజకరమైన వృద్ధి దశను ప్రారంభిస్తోన్న వేళ మీ నిరంతర మద్దతు కోసం ఎదురు చూస్తున్నాను" అని అన్నారు. హాజరైన జన సందోహాన్ని ఉద్దేశించి నటి శ్రీలీల మాట్లాడుతూ, "ఈ కొత్త కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొనటం పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. విశ్వసనీయత, నిజాయితీ మరియు కస్టమర్ల పట్ల అంకితభావానికి పేరుగాంచిన బ్రాండ్ కు సంబంధించి ఇంతటి చిరస్మరణీయమైన సందర్భం కోసం ఇక్కడకు రావడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. కళ్యాణ్ జ్యువెలర్స్ తమ అద్భుతమైన ఆభరణాల కలెక్షన్ తో స్థానిక ఆభరణాల ప్రియుల హృదయాలను గెలుచుకుంటుందనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు" అని అన్నారు. కొత్త షోరూమ్ ప్రారంభం గురించి కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ రమేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ, "ఒక కంపెనీగా, మేము గణనీయమైన మైలురాళ్లను చేరుకున్నాము. కస్టమర్ షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి అవసరమైన సమగ్ర వ్యవస్థను నిర్మించడంలో గణనీయమైన పురోగతి సాధించాము. గత కొద్ది సంవత్సరాలుగా, మేము ఈ ప్రాంతంలో మా కార్యకలాపాలను వ్యూహాత్మకంగా విస్తరించాము. కొంపల్లిలోని ఈ కొత్త షోరూమ్ మా మార్కెట్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందని, అదే సమయంలో మా విలువైన కస్టమర్లకు ఎక్కువ సౌలభ్యం , అవకాశాలను అందిస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు. ఈ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, కళ్యాణ్ జ్యువెలర్స్ విభిన్నమైన రీతిలో ఉత్తేజకరమైన ఆఫర్లను ప్రకటించింది, దీని ద్వారా ఆభరణాల ప్రేమికులు తమ ఆభరణాల కొనుగోళ్లపై గణనీయమైన పొదుపును పొందే అవకాశం లభిస్తుంది. వినియోగదారులు అన్ని ఉత్పత్తుల మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 50% తగ్గింపును పొందగలరులి. దీనితో పాటు, కళ్యాణ్ స్పెషల్ గోల్డ్ బోర్డ్ రేటు - మార్కెట్లో అత్యల్పమైనది మరియు కంపెనీకి చెందిన అన్ని షోరూమ్‌లలో ప్రామాణికమైనది - కూడా వర్తిస్తుంది. ఆభరణాల ప్రేమికులు కళ్యాణ్ జ్యువెలర్స్ యొక్క 4-లెవల్ అష్యూరెన్స్ సర్టిఫికేట్‌ను కూడా అందుకుంటారు, ఇది స్వచ్ఛత, జీవితకాలపు ఆభరణాల ఉచిత నిర్వహణ, వివరణాత్మక ఉత్పత్తి సమాచారం మరియు పారదర్శక మార్పిడి , బై-బ్యాక్ విధానాలకు హామీ ఇస్తుంది. ఈ ధృవీకరణ , తమ కస్టమర్లకు అత్యుత్తమమైన వాటిని అందించడంలో బ్రాండ్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ షోరూమ్‌లో కళ్యాణ్ యొక్క ప్రసిద్ధ హౌస్ బ్రాండ్‌లు లభిస్తాయి, వాటిలో ముహూరత్ (వెడ్డింగ్ జ్యువెలరీ లైన్), ముద్ర (హ్యాండ్‌క్రాఫ్టెడ్ యాంటిక్ జ్యువెలరీ), నిమా (టెంపుల్ జ్యువెలరీ), గ్లో (డ్యాన్సింగ్ వజ్రాలు), జియా (సాలిటైర్ తరహా వజ్రాల ఆభరణాలు), అనోఖి (అన్‌కట్ వజ్రాలు), అపూర్వ (ప్రత్యేక సందర్భాలలో వజ్రాలు), అంతర (వివాహ వజ్రాలు), హేరా (డైలీ వేర్ వజ్రాలు), రంగ్ (విలువైన స్టోన్స్ జ్యువెలరీ) మరియు ఇటీవల ప్రారంభించబడిన లీల (రంగు రాళ్ళు మరియు వజ్రాల ఆభరణాలు) ఉన్నాయి.

## 21న జేఎన్టీయూహెచ్‌లో ఇంజినీరింగ్

# ప్రవేశాలపై అవగాహన సదస్సు



**కూకట్ పల్లి, జూన్ 20 (నవభూమి ప్రతినిధి)** : తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ తో కలిసి టీజీ ఈఏపీసిఈటి 2025 విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయనుంది. ఈ కార్యక్రమం జూన్ 21, 2025న ఉదయం 10 గంటలకు జేఎన్ఆర్ ఆడిటోరియం, జేఎన్టీయూహెచ్ కాంపస్, కూకట్‌పల్లి, హైదరాబాద్ లో జరగనున్నట్లు యూనివర్సిటీ యాజమాన్యం తెలియజేసింది. దీనికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ వి. బాలకిషన్ రెడ్డి, ఛైర్మన్, టీజీసీహె, ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, వైస్ చాన్సలర్, జేఎన్టీయూహెచ్, లతో పాటు ప్రొఫెసర్ ఈ. పురుషోత్తం, వైస్ ఛైర్మన్, టీజీసీహె బీ ప్రొఫెసర్ ఎస్.కే. మొహమ్మద్, వైస్ ఛైర్మన్ 2, టీజీసీహె బీ ప్రొఫెసర్ శ్రీరామ్ వేంకటేష్, కార్యదర్శి, టీజీసీహె బీ ప్రొఫెసర్ కె. విజయ కుమార్ రెడ్డి, రెక్టర్, జేఎన్టీయూహెచ్ బీ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, రిజిస్ట్రార్, జేఎన్టీయూహెచ్ బీ ప్రొఫెసర్ జి.వి. నరసింహా రెడ్డి, ప్రిన్సిపల్, జేఎన్టీయూహెచ్ బీ బి. శ్రీనివాస్, క్యాంప్ ఆఫీసర్ లు, ఇతర విభాగాధిపతులు, పరిశ్రమల నిపుణులు హాజరు అవుతారని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో ఇంజినీరింగ్ అడ్మిషన్ ప్రక్రియ, బ్రాంచ్, కాలేజ్ ఎంపిక, ప్రధాన కోర్ బ్రాంచుల ప్రాముఖ్యత, ఉద్యోగావకాశాలపై చర్చించనున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యే ముందు లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

## కూకట్ పల్లి నియోజక వర్గ అభివృద్ధి పట్ల

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ◆కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివచౌదరి
- ◆బండి మాటల కన్నా చేతల్లోనే ఎక్కువ చూపించే నాయకుడు
- ◆బండి రమేష్ నేతృత్వంలో అభివృద్ధి ఊపందుకోనుంది

**కూకట్‌పల్లి, జూన్19, నవభూమి ప్రతినిధి** :కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కట్టుబడి ఉందని, దీనిలో భాగంగా నిరంతర కృషి జరుగుతోందని కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివచౌదరి తెలిపారు. బుధవారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ నేతృత్వంలో కూకట్ పల్లిలో అభివృద్ధి ఊపందుకోనుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఆశాజనకమైన మార్పులు నెలకొంటున్నాయని ఆయన తెలిపారు. త్వరలో సాయినగర్ భూముల రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారం కానుందని, బడుగు బలహీన వర్గాలకు ఎల్ఐజి 630 ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అలాగే రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, స్కూల్ నిర్మాణ పునఃప్రారంభం, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం వంటి కార్యక్రమాలు కార్యరూపం దాల్చనున్నాయని తెలిపారు. బండి రమేష్ మాటల కన్నా చేతల్లోనే ఎక్కువ చూపించే నాయకుడన్నారు. నియోజకవర్గ సమస్యలపై సీఎం, మంత్రులను తరచూ కలిసి పరిష్కారాలు సాధిస్తున్నారని కొనియాడారు. ప్రజలందరూ ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి గడప వద్దకు రాబోతున్నాయని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ యువ వికాసం ద్వారా ప్రభుత్వ రుణాలు, మహిళలకు డ్వాక్రా రుణాల మంజూరు, కుట్టుమిషన్ల పంపిణీ వంటి పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. బండి రమేష్ ప్రజల కోసం నిత్యం అందుబాటులోనే ఉంటారని తెలిపారు. కాలనీల్లో ఏ సమస్య ఉన్నా ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజల సేవలో



అందుబాటులో ఉంటాడన్నారు. మూసాపేట కాంగ్రెస్ కార్యాలయంలో ధైర్యంగా కలవొచ్చని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందనే నమ్మకంతో ముందుకు సాగండని ప్రజలను ఆహ్వానించారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రజల అవసరాలను నిర్లక్ష్యం చేసి, జటిలమైన సమస్యలను చిరకాలం పెండింగ్‌లో ఉంచారని ఆయన విమర్శించారు. సాయినగర్ భూముల రిజిస్ట్రేషన్, ఎల్ఐజి 630 ఫ్లాట్ల రిజిస్ట్రేషన్, ఫుట్‌పాత్‌లపై అక్రమ దుకాణాలు, గోపాల్‌నగర్ పార్కు స్థలాల కబ్జాలు, హౌసింగ్ బోర్డు స్థలాల ఆక్రమణలు వంటి సమస్యలు అప్పటి పాలకుల వల్లే ఉత్పన్నమయ్యాయి అని వివరించారు. ఎన్నికల సమయంలో ఎన్టీఆర్ పేరుతో కెపిహెచ్బి రమ్యా గ్రౌండ్ వద్ద మెమోరియల్ స్కూల్ ప్రారంభమైందని, ప్రజల వద్ద నుంచి భారీగా చందాలు వసూలు చేసిన తరువాత స్కూల్ నిర్మాణం నిలిపివేశారని ఆరోపించారు. అందులో దాదాపు 50 లక్షల ఇనుము దొంగిలించారని ప్రచారం జరుగుతోందన్నారు. స్కూల్ నిర్మాణానికి వాగ్దానం చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ఇప్పుడు ఎక్కడ? అంటూ ఆయన నిలదీశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ

# గంగాధరి కృష్ణను పరామర్శించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి** : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గంగాధరి కృష్ణను నేరేడ్మెట్ లోని ఆయన నివాసంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈనెల 16 న రాత్రి సమయంలో నేరేడ్మెట్ ఓల్డ్ పి ఎస్ చౌరస్తా సమీపంలో ఓ వ్యక్తి చిత్తుగా మద్యం సేవించి బైక్ పై అతివేగంగా వచ్చి గంగాధరి కృష్ణ వాహనాన్ని బలంగా ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో ఆయన కుడికాలు ఫ్యాక్చర్ అయ్యింది. వెంటనే స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఈసీఐఎల్ చౌరస్తాలో ఉన్న సూర్య ఆసుపత్రిలో చేర్పించారు . వైద్యులు ఆపరేషన్ నిర్వహించి డిశ్చార్జ్ చేసి నెల రోజులు పాటు బెడ్ రెస్టు లో ఉండాలని సూచించారు. విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఉద్యమకారుడు గంగాధరి కృష్ణ నివాసానికి వెళ్లి పరామర్శించారు . ఎమ్మెల్యే వెంట వచ్చి పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశు రాం రెడ్డి, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, పి ఎస్ శ్రీనివాస్, ఈ గణేష్, బాలకృష్ణ, కృష్ణమూర్తి గౌడ్, శేఖర్ గౌడ్ తోపాటు అనేకమంది నాయకులు పరామర్శించారు